

## క్లాత్ పంపిణీ పూర్తి
# ఇక కుట్టించి ఇవ్వాలి

**యూనిఫార్మ్స్ సకాలంలో అందివ్వాలి**

**కలెక్టర్ చంద్ర శేఖర్**

**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** విద్యార్థుల యూనిఫాంల పంపిణీలో భాగంగా క్లాత్ వచ్చినచోట తక్షణమే యూనిఫార్మ్స్ కుట్టించి విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయం..మిగతా 2లో




www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 29 | జూలై | 2026 | పేజీలు: 08


## ప్రక్షాళనతోనే ప్రజాస్వామ్య
# పరిరక్షణ

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు కరీంనగర్ నార్త్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐఆర్' ప్రవాస్ అభియాన్' (ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ద్వారానే బలమైన ప్రజాస్వామ్యం సాధ్యపడుతుందని తెలిపారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన వారి ఓటు నమోదు అయ్యేలా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ, ప్రజలకు సేవ చేయడమే పరమావధిగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతున్న తరుణంలో బీఎల్ఏ-2లు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు ప్రతి బూత్ ..మిగతా 2లో



## నెత్తురుతో తడిచిన
# నేరెళ్ల నేల !

**నేరెళ్ల దాష్టీకం.. తలవంపులు**

**నేనూ సిగ్గుతో తలదించుకుంటున్న !!**

**బాధిత కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**





**నేరెళ్ల/ సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు గత ప్రభుత్వంలో నెరేళ్లలో జరిగిన దాష్టీకం మొత్తం తెలంగాణ సమాజం తల దించుకునే ..మిగతా 2లో

## జలసిరితో
# జలభద్రత

**వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచాలి**

**మంత్రి సీతక్క**

**జలసిరి కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపు**

**ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, ప్రతి గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

**గ్రామసభల ద్వారా అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాలని సూచన**

**ఆరుతడి పంటల సాగు, నీటి పొదుపుపై రైతులకు మంత్రి విజ్ఞప్తి**



**ములుగు, అక్షిత ప్రతినిధి:** వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం చేపట్టిన ప్రతిష్మాత్మక జలసిరి కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. మంగళవారం ములుగు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ములుగు మండల సర్వసభ్య సమావేశంతో పాటు జలసిరి అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య ..మిగతా 2లో




# పంటల మార్పిడి మేలు

**ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి**

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసి, రైతులకు లాభదాయకంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అన్ని జిల్లాల మండల కేంద్రాల్లోని రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులు ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని ..మిగతా 2లో



## క్లాత్ పంపిణి పూర్తి ఇక కుట్టించి ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి...**

నుండి కేజీబీవీలు, ఎంజెపి, రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ విషయమై విద్యాశాఖ అధికారులు, ఏపీఎంలు, సంక్షేమ శాఖల ఆర్సివోలు, తదితరుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి నట్లుగా జిల్లాలోని అన్ని కేజీబీవీలు, మైనార్టీ, ఎస్సీ ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, మహాత్మ జ్యోతిబాపూలే, అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ సాధ్యమైనంత త్వరగా యూనిఫామ్స్ ఇవ్వాలని, ఇది వరకే ప్రభుత్వం యూనిఫామ్స్ కు అవసరమైన క్లాత్ ను ఆయా పాఠశాలల వారీగా పంపించడం జరిగిందని, కొన్ని మండలాల్లో ఇప్పటికే పూర్తిస్థాయిలో క్లాత్ పంపడం జరిగిందని, అలాంటి చోట వెంటనే యూనిఫార్మ్స్ కుట్టించి ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, నల్గొండ మండలంలో పూర్తిస్థాయిలో క్లాత్ వచ్చినందున యూనిఫామ్స్ కుట్టే పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందించాలన్నారు. యూనిఫార్మ్స్ పంపిణీ ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. కేజీబీవీలు రెసిడెన్షియల్ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, ఇతర పాఠశాలలో స్టిచ్చింగ్ పూర్తయిన చోట అన్ని ఆల్ట్రేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎంఈఓ లతో మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రతిరోజు విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ 80 దాటాలని అలాగేఉపాధ్యాయులు ,సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ 98% దాటాలని ఆదేశించారు. సెలవులో ఉన్న వారు తప్ప అందరూ ఎఫ్ఆర్ఎస్ చేయాలని, ఈ విషయమై హెడ్మాస్టర్లు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిసుశీందర్రావు ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాస్, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు,ఏ పి ఎం లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ప్రక్షాళనతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

**మొదటి పేజీ తరువాయి...**

స్థాయిలో సమీక్షలు నిర్వహించి,. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా సంప్రదించి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రక్షాళనకు గడువు చాలా తక్కువగా ఉన్నందున, ప్రతి కార్యకర్త దీనిని కేవలం పార్టీ కార్యక్రమంగా కాకుండా ఒక పవిత్రమైన ప్రజాసేవగా భావించి అంకితభావంతో పని చేయాలని సూచించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత కూడా జాబితాలో పేర్లు లేని అర్హులైన ఓటర్ల వివరాలను తక్షణమే ఫారం-6 ద్వారా నమోదు చేయించాలని, స్వయంగా అందుబాటులో లేని ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునేలా కార్యకర్తలు తగిన చొరవ తీసుకోవాలన్నారు.ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించడం ద్వారా ఎ ఒక్కరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా చూడాలని,ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, ఎటువంటి తప్పులు లేకుండా ఉండేలా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలన్నారు. మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణపై ప్రజలకు, ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికి ఓటరు జాబితా ఫైనల్ డ్రాఫ్ట్ వచ్చేవరకు అర్హులైన ప్రతి ఒక్క ఓటు నమోదు కోసం బిజెపి శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పరివార్ క్షేత్రాలతో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కోమళ్ల రాజేందర్ రెడ్డి, ప్రాంత సేవ ప్రముఖ్ తోట రాజేందర్, విహెచ్ పి జిల్లా సహ కార్యదర్శి రాగి సత్యనారాయణ, నగర కార్యదర్శి లను కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండారి వేణు, సోమిడి వేణు కో ఆప్షన్ మెంబెర్ చిగిరి వెంకటమ్మ , సాదినేని లావణ్య - మునీందర్, చిగురు రవీంద్ర , నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , అడిచర్ల రాజు, బోయిని శ్రీనివాస్, గిన్నె శ్రీనివాస్, జక్కుల నిఖిల్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురుతో తడిచిన నేరెళ్ల నేల !

**మొదటి పేజీ తరువాయి...**

సంఘటన అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సంఘటన జరిగి దాదాపు 9 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ కూడా ఈ దాష్టీకానికి పాల్పడిన ఒక్క పోలీసుకు గానీ ధన దాహంతో పేదల ప్రాణాలు తీసిన పెద్దలకు ఎందుకు శిక్ష పడలేదని కవిత ప్రశ్నించారు. నేరెళ్లలో పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో ఆనారోగ్యం పాలై ఇటీవల చనిపోయిన గంధం గోపాల్ కుటుంబాన్ని మంగళవారం కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఈ సంఘటన జరిగినప్పుడు తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు సిగ్గుతో తలదించుకుని క్షమాపణ అడుగుతున్నానని అన్నారు. బాధితులను ఏదో టూరిస్టులు వచ్చి పరామర్శించినట్లు కాకుండా వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతానని కవిత చెప్పారు. బాధితులందరికీ కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కేటీఆర్ ఏం చేస్తున్నారు?**

కొంతమంది ధన దాహం కారణంగా నెరేళ్ల నేల నెత్తురుతో తడిచిందని, ఇసుక కోసం ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్నారని కవిత



ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక కన్నా ప్రాణాలు పలుచన అయ్యాయా అంటూ ప్రశ్నించారు. ఇసుక లారీల కారణంగా ఒక బిడ్డ ప్రాణం పోతే...దానికి నిరసన చేపట్టినందుకు 8 మందిని ఐదు రోజుల పాటు చిత్ర హింసలకు గురి చేసి కొట్టారని కవిత గుర్తు చేశారు. చివరకు జైలర్ కూడా వారి దెబ్బలు చూసి జైల్లోకి తీసుకోనని చెబితే ఈ సంఘటన బయటకు వచ్చిందన్నారు. "ఈ సంఘటను వాడుకోని ఓట్లు వేయించుకున్న రేవంత్ రెడ్డి, బండి సంజయ్ లను నేను ప్రశ్నిస్తున్నా. దాష్టీకానికి పాల్పడిన ఒక్క పోలీసుకైనా శిక్ష పడిందా? జాతీయ ఎస్సీ కమిషన్ ను తీసుకొచ్చిన బండి సంజయ్ ఆ రిపోర్ట్ ఏమైందో చెప్పాలి". అని కవిత డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ బాధితులకు ఎందుకు న్యాయం చేయటం లేదని కవిత ప్రశ్నించారు. ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశిస్తే ఓ ఎస్పైని బలి చేసి...మిగతా పోలీసులను కాపాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో రాజకీయాలు మాని అన్ని పార్టీలు బాధితులకు న్యాయం జరిగేందుకు పోరాటం చేయాలని కవిత పిలుపునిచ్చారు. తాము టూరిస్ట్ ల మాదిరిగా కాకుండా బాధితులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామన్నారు. అన్ని పార్టీలు కూడా బాధితులకు ఏదో విధంగా సాయం చేయాలని కోరారు. ఎస్సీ కమిషన్ రిపోర్ట్ కోసం అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీ వరకు వెళ్తామన్నారు. తెలంగాణ రక్షణ సేన అని తమ పార్టీ పేరును ఊరికే పెట్టుకోలేదని తెలంగాణను రక్షించుకునేందుకు ఆ పేరు పెట్టుకున్నామని చెప్పారు.

**నేరెళ్ల బాధితులకు పరామర్శ**

పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో తీవ్రంగా గాయపడిన బాధితులను కవిత పరార్శించారు. బాధితుడు బానయ్య నివాసంలో హరీశ్ సహా ఇతర బాధితులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నేరెళ్ల బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# జలసిరితో జలభద్రత



**మొదటి పేజీ తరువాయి...**

అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జలసిరి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అంతకు ముందు మల్లంపల్లి మండల సర్వసభ్య సమావేశంలో కూడా ఆమె పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి సర్వసభ్య సమావేశాలే వేదిక: మంత్రి సీతక్క

మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, గ్రామాల సమస్యలను మండల స్థాయిలో చర్చించి తక్షణమే పరిష్కరించేందుకు సర్వసభ్య సమావేశాలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి గ్రామాల అవసరాల ఆధారంగా అభివృద్ధి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు సమన్వయంతో పనిచేసి గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**'ఇంటింటికి ఇంకుడు గుంత'తో నీటి సంరక్షణకు శ్రీకారం**

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని మంత్రి తెలిపారు. "ఇంటింటికి ఇంకుడు గుంత -- ఊరి కోసం ఊటకుంట -- పంట కోసం పంటకుంట" అనే నినాదంతో ప్రతి గ్రామంలో వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జలసిరిని ప్రతి కుటుంబం తమ ఇంటి సిరిగా భావించి స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు.

గ్రామసభలతో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామస్థాయిలోనే నిర్ణయించాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పంటకుంటలు, పశువుల పాకలు, మిల్క్ షెడ్లు వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు జలసిరి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**నీటి పొదుపుతో ఆరుతడి పంటల సాగు చేపట్టాలి**

ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు.అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ ప్రకృతి పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే నష్టాలను నివారించవచ్చని పేర్కొన్నారు. జలసిరి పనులకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి కొమురయ్య, ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడి మేలు



**మొదటి పేజీ తరువాయి...**

సూచించారు. ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలు, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడి విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రసాయన ఎరువులను మోతాదుకు మించి వినియోగించకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని కోరారు.

'రైతు నేస్తం' కార్యక్రమం ద్వారా ప్రపంచ స్థాయి వ్యవసాయ సాంకేతికత, శాస్త్రీయ సూచనలను రైతులకు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంట మార్పిడి ద్వారా విజయాలు సాధించిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

సోన్ మండల రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు 'రైతు నేస్తం' కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పంటల సాగు చేపట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఉత్తమ సేవలందించిన రైతులు, వ్యవసాయ అధికారులను అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్ రెడ్డి, తహశీల్దార్ సంతోష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే

# చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో ఎల్ నినో ప్రభావం కారణంగా లోటు వర్షపాతం ఉందని, భూగర్భ జలానికి మట్టాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి హాజరై సెర్ప్ ఎ పి ఎం లు, సి సి లు, వి ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ నీటి మట్టాన్ని పెంపొందించేందుకు సామాజిక ఇంకుడు గుంతలు, ఫారం పాండ్, నీటి కుంటలు, పంట కుంటలు, ఊట కుంటల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన జలసిరి క్రింద వి బి జి రామ్ జి పథకం ద్వారా భూగర్భ జల నీటిమట్టాన్ని పెంపొందించే విధంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో ఇంకించాలని, ఆ దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కరువు పరిస్థితులను ఎదుర్కోవాలంటే భూమి నీటిమట్టాన్ని పెంచడమే మార్గమని, వి బి జి రామ్ జి పథకం ద్వారా అర్హులైన కూలీలకు 125 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు ఆగస్టు 15వ తేదీలోగా అందించే విధంగా కార్యాచరణ రూపొందించాలని, కుట్టు మిషన్ల సంఖ్య పెంచాలని, ఏకరూప దుస్తులు కుట్టే పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. ప్రతి వి. ఓ. క్రింద 15 స్వయం సహాయక సంఘాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నూతన సంఘాలు ఏర్పాటుచేసి సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. అంతకుముందు రైతు వేదిక ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.



ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి

# పోరాటాలు మా పంథా

### హక్కుల సాధన కోసం ఉద్యమిస్తాం

### కాజీపేట రైల్వే డివిజన్ సాధించే వరకు పోరాడుతాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్

**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ఢిల్లీలో జంతర్‌మంతర్ ధర్నా కోసం తరలి వెళ్తున్న పార్టీ శ్రేణులకు ఆయన మంగళవారం ఉదయం కాజీపేట స్టేషన్ వెళ్లి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... పోరాటాలు మా పంథా అని, హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన విధంగా తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనకు ఉద్యమం చేస్తామని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీగా మేము ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు పని చేస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల 40 ఏండ్ల కోచ్ ఫ్యాక్టరీ కలను సాకరం చేసేందుకు పోరాడామని గుర్తు చేశారు. సాధించిన కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, కాజీపేట రైల్వే డివిజన్ సాధన, భూమి ఇచ్చిన భూ బాధితులకు ఉద్యోగ అవకాశాలు, లోకో పైలెట్లు, రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం వరంగల్ పశ్చిమ నియోజవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఈ నెల 30న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.








కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, బొంగు అశోక్ యాదవ్, జోరిక రమేష్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, ఐనవోలు సర్పంచ్ రఘువంశీ, నాయకులు రజినీకాంత్, పులి విక్రమ్, దువ్వ కనకరాజు, కోంద్ర శంకర్, గబ్బెట శ్రీనివాస్, సుంచు అశోక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను పరిశీలించిన నాగం వర్షిత్ రెడ్డి

**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సర్ ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 19,39వ బూత్ లకు సంబంధించిన స్థానిక బి.యల్. లను కలిసి నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు.నిజమైన ఓటర్లను గుర్తించి సర్ ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. రోహింగ్యాలకు, స్థానికంగా లేని ఓటర్లను గుర్తించి నిబద్ధతతో పనిచేయాలని బిఎల్‌ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పనా



యాదవ్, జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, ఫ్లోర్ లీడర్ బుడ్డ సురేష్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మున్సిపల్ ఇంచార్జ్ అనపర్తి యాదగిరి ,ఆలే చిరంజీవి ,పోలపల్లి ముత్తయ్య, కడవేరు పాండు, ధర్మోజి గూడెం ఉపసర్పంచ్ ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణు, మారగోని గణేష్,అన్నమోని రాజేష్, బూత్ అధ్యక్షులు పాశం భరత్ ,దండం సత్తిరెడ్డి,ఇటికాల దామోదర్ రెడ్డి, గుండపల్లి వెంకటరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామన్నపేట--వేములకొండ ఆర్టీసీ బస్సును శ్రీ మత్స్యగిరి లక్ష్మీనారసింహస్వామి దేవాలయం వరకు పొడిగించాలి




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రామన్నపేట--వేములకొండ మధ్య నడుస్తున్న ఆర్టీసీ బస్సు సర్వీసును శ్రీ మత్స్యగిరి లక్ష్మీనారసింహస్వామి దేవాలయం వేములకొండ గుట్ట వరకు పొడిగించాలని స్థానిక ప్రజలు, భక్తులు కోరుతున్నారు. దేవాలయానికి ప్రతిరోజూ పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తుండగా, నేరుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

బస్సు సర్వీసును దేవాలయం వరకు పొడిగిస్తే భక్తులతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు సులభంగా దేవాలయానికి చేరుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యేలు నకిరేకల్ ఎమ్మెల్యే తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు, ఆర్టీసీ ఉన్నతాధికారులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు స్పందించి రామన్నపేట--వేములకొండ ఆర్టీసీ బస్సును శ్రీ మత్స్యగిరి లక్ష్మీనారసింహస్వామి దేవాలయం వరకు పొడిగించేలా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గంగుల వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

### తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న రాజిరెడ్డి




**రామన్నపేట అక్షిత ప్రతినిధి :** నకిరేకల్ ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, రామన్నపేట ముద్దుబిడ్డ, యువ నాయకుడు, పల్లివాడ గ్రామ మాజీ సర్పంచ్ గంగుల వెంకట రాజిరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన సందర్భంగా రాజిరెడ్డి ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వానలు కురిసి, రైతులు సంతోషంగా ఉండాలని ప్రార్థించారు. రామన్నపేట స్థానిక సుభాష్ సెంటర్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహిస్తూ ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మానవతా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గంగుల వెంకట రాజిరెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే యువ నాయకుడని, సామాజిక సేవలో ముందుండే వ్యక్తిగా గుర్తింపు పొందారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి బాధ్యత

**దేవలమ్మ నాగారం గ్రామంలో వన మహోత్సవం**

**సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రకల్ గ్రామంలో ఘనంగా జల మహోత్సవం

**మిషన్ భగీరథ నీటి ప్రాముఖ్యతపై అవగాహన**

**మిషన్ భగీరథ నీటిని ప్రజలకు పంపిణీ చేసిన**

**సర్పంచ్ వరదరాజుల ప్రసన్న**





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం చంద్రకల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంక్ వద్ద జల మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి వరదరాజుల ప్రసన్న ముఖ్య అతిథిగా పాల్గొని మిషన్ భగీరథ నీటిని బిందెలో నింపి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈ రవికుమార్ నీటి ల్యాబ్ అసిస్టెంట్ వేణుగోపాల్ , నాగరాజు మాట్లాడుతూ బోరు నీటి కన్నా, ఫిల్టర్ వాటర్ కన్నా మిషన్ భగీరథ నీరు ఉత్తమైనది అని తెలిపారు. సర్పంచ్ వరదరాజుల ప్రసన్న ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరిగా అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. నీటిని వృధా చేయవద్దని ప్రజలకు సూచించారు. అంతేకాకుండా గ్రామపంచాయతీలో మురుగు నీరు, పరిశుభ్రమైన నీటికి గల తేడాను ప్రాక్టికల్ గా చూపించి, పరిశుభ్రమైన నీటిని తాగండి ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించండి అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శివకుమార్, మిషన్ భగీరథ వర్కర్ బండి చెన్నయ్య, కారోబార్ మహేష్ , బండి సాయిబాబు, మహిళా సంఘాల అధ్యక్షురాలు వెంకటమ్మ , వార్డు మెంబర్లు శివమ్మ , జయ , లక్ష్మీపతి , గ్రామపంచాయతీ సిబ్బంది కుర్మయ్య, వెంకటయ్య, పర్శరాముడు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో 'బ్రోకర్ల' రాజ్యం!

**సామాన్యుడికి చుక్కలు... బ్రోకర్లకు రెడ్ కార్పెట్!**

**రేటు కడితేనే ఫైలు కదిలేది... లేదంటే తిప్పలు తప్పవు**

**కల్లు మండువాలో ప్రభుత్వ భూ రికార్డులు... అధికారుల తీవ్ర నిర్లక్ష్యం**



**మల్యాల అక్షిత ప్రతినిధి :** ప్రజలకు సత్వర, పారదర్శక సేవలు అందించాల్సిన మల్యాల తహ సీల్దార్ కార్యాలయం ఆక్రమాలు, అక్రమార్కులకు నిలయంగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. కార్యాలయంలోకి అడుగుపెట్టే సామాన్య ప్రజలకు ఒక నిబంధన, బ్రోకర్ల ద్వారా వచ్చిన వారికి మరొక నిబంధన అమలు చేస్తూ మధ్యవర్తులు రాజ్యం ఏలుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రతి పనికీ ఒక రేటు... అడిగినంత ఇస్తేనే పని!**

భూముల రిజిస్ట్రేషన్లు, విరాసత్ (హక్కుల మార్పిడి), భూముల సర్వే, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు... ఇలా ఏ చిన్న పని కావాలన్నా కార్యాలయంలో ఒక రేటు నిర్ణయించినట్లు సమాచారం.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీసేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని నేరుగా వెళ్లే దరఖాస్తుదారులకు "ఈ కాగితం లేదు.. ఆ పత్రం లేదు.. రేపు రండి" అంటూ పదే పదే తిప్పుకుంటూ ముప్పుతిప్పలు పెడుతున్నారు.అదే ఫైలు బ్రోకర్ లేదా దస్తావేజు లేఖరి ద్వారా వెళ్తే, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా క్షణాల్లో పనులు పూర్తయిపోతున్నాయి.

జాతీయ రహదారుల పక్కన ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్ల విషయంలో అడిగినంత సమర్పించుకోకపోతే... ఆ భూమి "ఇళ్ల పట్టాల కిందకు వస్తుంది" అని బెదిరింపులకు దిగుతున్నారని బాధితులు వాపోతున్నారు.

**కల్లు మండువాలో అత్యంత విలువైన 'పహాణీ' పుస్తకం!**

మల్యాల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది అలసత్వానికి, రికార్డుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ఒక సంచలన ఉదంతం వెలుగు చూసింది. దాదాపు నెలన్నర కిందట మల్యాల కల్లు మండువాలో తీపి బండారం పొట్లం కట్టడానికి 1984-85 సంవత్సరానికి చెందిన అత్యంత విలువైన పహాణీ పుస్తకాన్ని ఉపయోగించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ రికార్డు పుస్తకం గతంలోనే అదృశ్యమైందని అధికారులు దాటవేసే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, కార్యాలయ సిబ్బందే దానిని కల్లు మండువాలో మరచిపోయారని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

గతంలో కూడా మల్యాలకు చెందిన ఒక వ్యక్తి ఇంట్లో ఒరిజినల్ పహాణీలు, పాస్ పుస్తకాలు, నక్షాలు లభించడంతో అప్పటి ఆర్డీవో కేసు నమోదు చేసిన ఘటనలు ఉన్నప్పటికీ... అధికారుల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం.

**ఉన్నతాధికారులు స్పందించాలి!**

ప్రభుత్వ కార్యాలయం సామాన్య ప్రజల కోసమా లేక బ్రోకర్ల సంపాదన కోసమా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు (కలెక్టర్, ఆర్డీవో) తక్షణమే స్పందించి,మల్యాల తహసీల్దార్ కార్యాలయ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, బ్రోకర్ల పెత్తనానికి శాశ్వతంగా అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ బడి అంటే మన బడి

**సర్పంచ్ జలాల్ చిట్టెమ్మ శివుడు ఆదర్శ నిర్ణయం**

**తన కూతురిని ప్రభుత్వ బడిలో చేర్పించిన సర్పంచ్ గ్రామానికి ఆదర్శం**





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం పెద్ద కార్పముల ప్రభుత్వ పాఠశాల అంటే పేద పిల్లల కోసమే అనే ఆలోచనను మార్చే దిశగా పెద్ద కార్పముల గ్రామ సర్పంచ్ జలాల్ చిట్టెమ్మ శివుడు ఆదర్శంగా నిలిచారు. తన కూతురు బాల త్రిపుర సుందరి దేవి ని ఖరీదైన ప్రైవేట్ పాఠశాలలో కాకుండా, అదే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ విషయంపై గ్రామస్తులు ఆశ్చర్యపోగా, సర్పంచ్ ఇచ్చిన సమాధానం అందరినీ ఆలోచింపజేస్తోంది. సర్పంచ్ జలాల్ చిట్టెమ్మ శివుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాఠశాల మన గ్రామం కోసం ప్రభుత్వం నిర్మించింది. ఇక్కడ చదివే పిల్లలు మన పిల్లలే. ఈ పాఠశాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అందుకే నా కూతురును కూడా ఇక్కడే చదివిస్తున్నాను. పాఠశాల గొప్పదనం భవనం, ఫీజులు, యూనిఫాం వల్ల రాదు. మంచి ఉపాధ్యాయులు, మంచి వాతావరణం, క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి – ఇవే నిజమైన విద్యకు పునాది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఇతర విద్యా సహాయాలు అందుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు మరింత బలపడాలంటే ప్రజల నమ్మకం అవసరం. ఆ నమ్మకాన్ని పెంచడానికే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. గ్రామస్తుల స్పందన సర్పంచ్ నిర్ణయంతో గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల నాయకులు ఆలోచనలో పడ్డారు. నాయకుడు తన కూతురిని ప్రభుత్వ బడిలో చదివిస్తుంటే, మనమూ మన పిల్లలను ప్రభుత్వ బడిలో చదివించడంపై గర్వపడాలి అని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ పిలుపు ప్రభుత్వ బడి అంటే తక్కువ కాదు. ప్రభుత్వ బడి అంటే మన బడి. మన బడి అంటే మన గ్రామ భవిష్యత్తు. మన పిల్లల భవిష్యత్తు అంటే మన దేశ భవిష్యత్తు. పెద్ద కార్పముల ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారవేత్తలు, పోలీసు సిబ్బంది, ఇంజనీర్లు, వైద్యులుగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థికి సర్పంచ్ విజ్ఞప్తి చేస్తూ, మనకు అక్షరజ్ఞానం నేర్పిన ఈ పాఠశాలకు ఇప్పుడు మనం చేయూత ఇవ్వాల్సిన సమయం వచ్చింది. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం చేస్తే మన పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు.

## గుడ్డు ధరలు పైపైకి..

**రోజురోజుకీ పెరుగుతున్న ధరలు**

**ఆందోళన చెందుతున్న వినియోగదారులు**



**యాదాద్రి భువనగిరి /అక్షిత బ్యూరో:** పేద, మధ్యతరగతి ప్రజలకు చౌకగా లభించే ఏకైక ప్రొటీన్ ఆహారం కోడిగుడ్డు. వైద్యులు నిత్యం గుడ్డును ఆహారంగా తీసుకోవాలని సూచిస్తారు. అలాంటి గుడ్డు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతోంది. దీంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.రూ.7 మధ్య పలికిన ఒక్కో గుడ్డు ధర , ప్రస్తుతం మార్కెట్లో రూ.8 నుంచి రూ.9కు చేరింది. కేవలం గుడ్డు మాత్రమే కాకుండా, చికెన్ ధరలు కూడా సామాన్యుడికి చుక్కలు చూ పిస్తున్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో చికెన్ ధర రూ.290 నుండి రూ.320 వరకు పలుకుతుం డటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు.

**ఉత్పత్తి వ్యయం పెరగడంతో..**

గుడ్డు ధర ఈ స్థాయిలో పెరగడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని పౌల్ట్రీ రైతులు, వ్యాపా రులు చెబుతున్నారు. కోళ్లకు మేతగా వేసే సోయాబీన్, మొక్కజొన్న, జొన్నల ధరలు విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి వ్యయం భారమైందని పేర్కొంటున్నారు. ఎండా కాలంలో కోళ్లకు సోకిన పలు రకాల వ్యాధుల వల్ల దేశ వ్యాప్తంగా ఉత్పత్తి భారీగా తగ్గింది. ఫలితంగా రైతులకు తీవ్ర నష్టాలు వాటిల్లాయి. ఫలితంగా చివరకు పౌల్ట్రీ రైతులు కోళ్ల పెంపకంపై ఆసక్తి చూపలేదు. దాంతో కోళ్ల ఉత్పత్తి తక్కవ కావడంతో గుడ్లు, చికెన్ ధరలు పెరిగాయని అంటున్నారు.

**రవాణా ఖర్చుల భారం**

ఇంధన ధరల పెరుగుదల ప్రభావం రవాణా రంగంపై కూడా పడింది. కోళ్ల ఫారాల నుండి మార్కెట్లకు గుడ్లు, కోళ్లను తరలించే ఖర్చులు అదనపు భారంగా మారాయి. ఒకేసారి ఒక్కో గుడ్డుపై రూ.2 వరకు పెరగడంతో మధ్యతరగతి కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ధరల పెరుగుదల ప్రభావం కేవలం ఇళ్లకే పరిమితం కాలేదు. హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ సాయింట్లలో ఎగ్ కర్రీస్, చికెన్ వంటకాల ధరలను సైతం వ్యాపారులు పెంచేశారు.

## కోడేరులో ఫామ్ పౌండ్ పనులు, యూనిఫామ్ కుట్టు కేంద్రాల

# ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గంలోని కోడేరు మండలంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఐ.ఏ.ఎస్ రెండు కీలక కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు. 1. లిఫామ్ పౌండ్ నిర్మాణ పనుల తనిఖీలి వీబీజీ రామ్‌జీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ పథకం కింద జరుగుతున్న ఫామ్ పౌండ్ నిర్మాణ పనులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. రైతు రవీందర్ వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న ఫామ్ పౌండ్ పురోగతిని పరిశీలించి, పనుల ప్రగతి, పనిచేస్తున్న కూలీల సంఖ్య గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆగస్టు నెలాఖరులోపు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి. పనుల్లో జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి. కూలీల యోగక్షేమాలపై ప్రత్యేక దృష్టి సారించాలనీ. అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫామ్ పౌండ్ పూర్తయిన తర్వాత చేపల పెంపకం గురించి రైతు రవీందర్ తో మాట్లాడిన కలెక్టర్, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఫామ్ పౌండ్లు రైతులకు అదనపు ఆదాయ వనరుగా ఉపయోగపడతాయి అని కలెక్టర్ పేర్కొన్నారు. నిర్ణీత గడువులోపు అన్ని శాఖలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. లి2. యూనిఫామ్ కుట్టు కేంద్రాల తనిఖీలి

అనంతరం కోడేరులోని యూనిఫామ్ కుట్టు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూనిఫామ్‌ల కటింగ్, కుట్టు, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థి వ్యక్తిగత కొలతలకు అనుగుణంగా యూనిఫామ్‌లు కుట్టాలి. కలెక్టర్ సూచించారు. వేగంతో పాటు నాణ్యతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలి. కోడేరు మండలంలో 15 మంది మహిళా సంఘాల టైలర్లు యూనిఫామ్‌లు కుడుతున్నారు. 33 ప్రభుత్వ పాఠశాలల 2,138 మంది విద్యార్థులకు, కేజీబీవీ, మోడల్, గురుకుల పాఠశాలల 1,152 మంది విద్యార్థులకు యూనిఫామ్‌ల కుట్టు పనులు జరుగుతున్నాయి. ఆగస్టు 15లోపు ప్రభుత్వ పాఠశాలల ప్రతి విద్యార్థికి తొలి జత యూనిఫామ్, ఆగస్టు నెలాఖరులోగా రెండో జత అందించాలి. మూడు గురుకుల విద్యాలయాలకు వచ్చే వారం రోజుల్లో రెండు జతల యూనిఫామ్‌లు పూర్తి చేయాలని ఆదేశించారు. కేజీబీవీ విద్యార్థులకు ఇప్పటికే రెండు జతల యూనిఫామ్‌లు అందించిన మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. నాణ్యతలో రాజీ లేకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## దుకాణాల లీజు పరిమితిని రెండు సంవత్సరాలు పొడిగించాలి

### అగ్నిప్రమాద బాధితులకు రూ.1,00,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన

### మాజీ సర్పంచ్ మల్గా రమణ బాలకృష్ణ



**నార్కట్ పల్లి,అక్షితన్యూస్:** మండల పరిధిలోని చెర్వుగట్టు గ్రామంలో ఇటీవల జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 25 దుకాణాలు పూర్తిగా దగ్ధమై, అనేక కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయిన ఈ విషాద ఘటన నేపథ్యంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ తన వంతు బాధ్యతగా రూ. 1,00,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం తక్షణమే అందించాలి ఆదుకోవాలని కోరారు కోరారు.

ఇందుకోసం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని కోరారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న షాపుల షట్టర్ల లీజు కాలపరిమితిని మరో రెండు సంవత్సరాలు పొడిగించేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు మళ్లీ తమ కాళ్లపై నిలబడేలా సహకరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడటమే నిజమైన నాయకత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ వారి జీవనోపాధి పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని కోరారు.

## వరుణుడి కరుణకై శ్రీ ఆంజనేయ స్వామికి "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు.

వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వరుణ దేవుని అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతాంగం సంతోషంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు ప్రకృతి అనుకూలంగా ఉండటం, సకాలంలో వర్షాలు కురవడం రైతాంగానికి ఎంతో కీలకమని, అన్నదాతలు అభివృద్ధి చెందితేనే సమాజం సుభిక్షంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం చేశారు. భక్తులు, ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి అన్నదాత ముఖంలో చిరునవ్వులు వెల్లివిరియాలని.. ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని" అనే ఆకాంక్షతో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విఎన్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్థలంలో చోరీ కలకలం...

### ఎస్సార్ నగర్‌లో ఫెన్సింగ్, బోరు మోటార్, విద్యుత్ సామగ్రి మాయం....

### ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యమా..? దళారుల కబ్జాలపై స్థానికుల ఆందోళన..

**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మున్సిపల్ పరిధిలోని కట్టే కొమ్ముగూడెం రోడ్డు ఎస్సార్ నగర్‌లో ఉన్న మున్సిపల్ లేఔట్ ప్రభుత్వ స్థలంలో






గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన కలకలం రేపింది. ప్రభుత్వ స్థలానికి రక్షణగా ఏర్పాటు చేసిన ఐరన్ ఫెన్సింగ్‌ను పూర్తిగా తొలగించి ఎత్తుకెళ్లడంతో పాటు, అక్కడ ఏర్పాటు చేసిన బోరు మోటార్, విద్యుత్ మీటర్, కరెంటు వైర్లు తదితర సామగ్రిని కూడా అపహరించినట్లు స్థానికులు తెలిపారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణల నుంచి రక్షించేందుకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పూర్తిగా తొలగిపోవడంతో ఆ స్థలంపై దళారులు కన్నేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రభుత్వ భూములు క్రమంగా ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి చోరీపై సమగ్ర విచారణ చేపట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ స్థలాలకు శాశ్వత రక్షణ కల్పించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం అధికారుల బాధ్యత అని, దళారుల కబ్జాలకు అవకాశం లేకుండా మున్సిపల్ స్థలాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతిని ఆరాధించే సాంప్రదాయ పండగే ఈ సీత్ల పండగ

## మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్





**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** బంజారాల సీత్ల పండుగ ప్రకృతిని ఆరాధించే సాంప్రదాయ పండుగ అని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు,రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,కడ్తాల్ మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు లంబాడీలు ఈ పండుగ ను పశు సంపద అభివృద్ధి,ఆరోగ్యం,తాండ సౌభాగ్యం కోసం సీత్ల యాడి పూజలు చేయడం మా లంబాడి ల యొక్క ఆనవాయితీ.అని అన్నారు కడ్తాల్ మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెక్కల కుంట తండాలో జరిగిన సీత్ల పండుగలో ఆయన స్థానిక సర్పంచ్ అమర్ సింగ్ నాయక్ తో కలిసి పాల్గొన్నారు బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించడం మన బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్ రవీందర్ నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు పవన్ నాయక్ రమేష్ భాస్కర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విధుల నిర్వహణలో బిఎల్వోల సేవలు అభినందనీయం, ఘన సన్మానం : కౌన్సిలర్ తిరుమణి యాదగిరి



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు నమోదు, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగడంలో బూత్ లెవల్ అధికారులు (బిఎల్వోలు) కీలక పాత్ర పోషిస్తున్నారని సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ తిరుమణి యాదగిరి కొనియాడారు. మున్సిపాలిటీలోని మాలిపురం పరిధిలో గల 308 మరియు 309 పోలింగ్ బూతులలో బిఎల్వోలుగా విధులు నిర్వర్తించిన మద్దూరి ఉమేష్, చింతకాయల పరుశురాములు తమ బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం వార్డు కౌన్సిలర్ తిరుమణి యాదగిరి నివాసంలో వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ యాదగిరి మాట్లాడుతూ.. ఎండనక, వాననక ప్రతి ఇంటికీ తిరుగుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో బిఎల్వోలు చేసిన కృషి ఎంతో గొప్పదన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఇలాగే బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు జంపాల భిక్షం, మామిడాల వెంకటేశ్వర్లు, ఈశ్వర చారి, సోమన్న తదితరులు పాల్గొని, విధులను విజయవంతంగా పూర్తి చేసిన బిఎల్వోలను అభినందించారు.

# కూరగాయల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** సాంప్రదాయ పంటలతో పోలిస్తే కూరగాయలు, అంతర పంటల సాగు రైతులకు అధిక లాభాలను అందిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం బసవరాజుపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా రైతులు యాదగిరి, మార్త రమేష్, బోర రాజయ్య పొలాల్లో సాగు చేస్తున్న కూరగాయలు, అంతర పంటలను కలెక్టర్ పరిశీలించారు. పంటల దిగుబడి, సాగు విధానాలు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులతో మాట్లాడి







వివరాలు తెలుసుకున్నారు.

తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో మంచి ఆదాయం పొందేందుకు అంతర పంటల సాగు అనుకూలమని కలెక్టర్ తెలిపారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ రైతులు కూరగాయల సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా అంతర పంటలు సాగు చేయడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గడంతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని చెప్పారు.

కూరగాయల సాగు వల్ల కూలీల సమస్య తగ్గుతోందని, మల్చింగ్ విధానం ద్వారా అధిక దిగుబడులు వస్తున్నాయని రైతులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలోని ఇతర రైతులు కూడా ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కూరగాయలు, పప్పు దినుసుల సాగుపై సాంకేతిక సూచనలు అందించడంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా లభించే ప్రోత్సాహకాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు..

అనంతరం రైతుల వద్ద నుంచి కలెక్టర్ స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసి నగదు చెల్లించారు. బసవరాజుపల్లిలో కూరగాయల సాగు ఆదర్శప్రాయంగా ఉందని ప్రశంసించిన ఆయన, ఇతర రైతులకు సాగు విధానం, లాభాలపై అవగాహన కల్పించేందుకు ఐడీఓసీ కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రదర్శన స్టాల్ ఏర్పాటు చేయాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి తిరుపతి, భూపాలపల్లి తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## 63వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజా



కాజీపేట, అక్షిత ప్రతినిధి :

కాజిపేట్ మైనారిటీ నాయకులు మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు శాంపేట గ్రామంలో షాదీఖానా నిర్మాణం కోసం 25 గుంటల జాగా మంజూరైన మాట వాస్తవమే అనీ కాజిపేట మైనారిటీ నాయకులు అన్నరు. కానీ ఆ స్థలాన్ని మైనార్టీ పెద్దలు సందర్శించినప్పుడు, అక్కడ అత్యంత లోతైన గుంతలు ఉండటంతో భవిష్యత్తులో నిర్మాణం చేపడితే ప్రమాదం అనీ ఈ విషయమై ఈ నెల 2వ తేదీన డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ దృష్టికి తీసుకుపోగా పరిశీలించి, ఇక్కడ షాదీఖానా నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయని, ఆ స్థలాన్ని వేరే శాఖకు తరలించడం జరిగిందన్నారు.




ఈ విషయాన్ని పట్టుకుని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారని, షాదీఖానా జాగను వేరే శాఖకు అప్పగించారని చౌకబారు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనారు.

ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా, ప్రభుత్వ స్థలం ఎక్కడైనా ఉంటే అక్కడికి షాదీఖానాను తరలిద్దామని తెలియజేశారు . కానీ వేరే ఎక్కడా 25 గుంటల స్థలం లభించలేదు. దీంతో మైనార్టీల సంక్షేమం కోసం వెనుకాడకుండా ఎమ్మెల్యే నాయిని శరవేగంగా ఆ గుంతల్లో మట్టి పోయించి, దాని రూపురేఖలు మార్చి, అదే 25 గుంటల స్థలాన్ని తిరిగి షాదీఖానా నిర్మాణం కోసం కేటాయించారన్నరు. ప్రమాదకరంగా ఉన్న స్థలాన్ని సురక్షితంగా మార్చి ఇచ్చే గొప్ప మనసు ఒక్క నాయిని రాజేందర్ రెడ్డి గారికి మాత్రమే ఉంది మైనారిటీ నాయకులు అన్నారు.

అంతేకాకుండా, ముస్లిం సోదరుల కబరస్తాన్ కోసం రాంపూర్ గ్రామంలో ఏకంగా 3 ఎకరాల భూమిని కేటాయించి మైనార్టీలపై తనకున్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు అనీ స్పష్టం చేశారు.

ఇంతటి గొప్ప పనులు చేస్తుంటే సహించలేక టిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మైనార్టీల నిజమైన పక్షపాతి ఎమ్మెల్యే నాయిని అనీ బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకోవాలి ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ విలేకరుల సమావేశంలో ముఖ్య నాయకులు మైనార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి

# వినతిపత్రం అందజేత

**రహదారి మౌలిక వసతుల బలోపేతానికి కేంద్ర సహకారం కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘనపూర్ అక్షిత న్యూస్:** వరంగల్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధి పేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.

అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

## కుడి కాళ్ళ అనురాధ జ్ఞాపకార్థం

**మల్లికాంబ మనోవికాస వృద్ధాశ్రమం అన్నదానం**



**కాశీబుగ్గ ,అక్షిత న్యూస్ :** 13వ డివిజన్ లోని గణేష్ నగర్ ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి , శ్రీ పద్మశాలి సేవ పరపతి సంఘం మట్టేవాడ ప్రధాన కార్యదర్శి కుడికాల మహా దేవ్ భార్య కుడికాల అనురాధ తృతీయ వర్ధంతి సందర్భంగా మల్లికార్జున వృద్ధాశ్రమం అన్నదానం జరిగినది. కుడికాల మహాదేవ మాట్లాడుతూ మాకు భౌతికంగా దూరమై మూడేళ్లు కావస్తున్న మీ మధుర మైన మాటలు , మమతలు పంచిన నీ చేతలు మానసికంగా మా స్మృతులో కదిలాడు చున్నాయి. ప్రేమానురాగాలు పంచిన దేవతవు, మీ మధుర స్మృతులు మరువలేని మీ సేవలతో మా ఊహల జీవనజ్యోతి గా నిత్యం మా కళ్ళ ముందు కదలాడుతున్న దేవతవు. నిన్ను మరిచిన క్షణం లేదు స్వర్గాల కొలువు తీరిన మా అనురాగ దేవతవు. మేమందరం బాధ తృప్తి హృదయాలతో నీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ చెమ్మగిల్లిన కళ్ళతో అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొడారి రవి , రాం పెల్లి శ్రీనివాసాచారి, కూతుర్లు అల్లులు, కుమారుడు కుడికాల విజయ్ కళ్యాణ్ , కుడికాల వేణుగోపాల్, కుడికాలా ప్రసాద్, ఉపేందర్ , రామకృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసును గెలుచుకున్ననేత సిరికొండ

**మధుసూదనాచారిపై వ్యక్తిగత విమర్శలు ఆపాలి**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** మాజీ శాసనసభాపతి, బీఆర్ఎస్ సీనియర్ నేత సిరికొండ మధుసూదనాచారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు హెచ్చరించారు. మంగళవారం భూపాలపల్లిలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మధుసూదనాచారి ఏ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయాలన్నది పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సర్వే నివేదికల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. ఆ విషయంపై పార్టీ నాయకులు అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటులో మధుసూదనాచారి కీలక పాత్ర పోషించారని, ఆయనను విమర్శించడం తెలంగాణ ఉద్యమ చరిత్రను అవమానించడమేనని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గం చేస్తున్న విమర్శలను ఖండిస్తూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై కేసులు పెట్టించడం, భూకబ్జాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ ఆరోపించారు.భూపాలపల్లి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వమే వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని, ప్రజల మద్దతుతోనే మధుసూదనాచారి రాజకీయాల్లో కొనసాగుతున్నారని తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో మధుసూదనాచారిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పనిచేస్తాయని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు లెంకల రాజిరెడ్డి, రత్నం రవి, చింతల రమేష్, మునుకుంట్ల వెంకటేష్, బండారు రవి, ముద్దసాని కిరణ్, ఏదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**నూతన సెంట్రల్ లైటింగ్ ప్రారంబించిన విప్**





**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** సర్వంగ సుందరంగా వేములవాడ పట్టణ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణ బ్యూటిఫికేషన్‌లో భాగంగా రూ.2.65 కోట్ల వ్యయంతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .అనంతరం వారు మాట్లాడుతూ మొదటి, రెండో బైపాస్ రోడ్లలోని ప్రధాన ప్రాంతాల్లో 150 విద్యుత్ స్తంభాలు, 300 ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశామని చెప్పారు.మరో 82 విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు కూడా అనుమతులు కోరామని, అవి కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఈ లైటింగ్ వ్యవస్థ వల్ల రాత్రి వేళల్లో భక్తులు, ప్రయాణికులకు మెరుగైన భద్రత లభిస్తుందని, వేములవాడ పట్టణం మరింత ఆకర్షణీయంగా మారుతుందని పేర్కొన్నారు.

80 అడుగుల ప్రధాన రహదారిపై కూడా ప్రత్యేక డిజైన్‌తో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నంది, త్రిశూలం ఆకృతులతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసి భక్తులను ఆకట్టుకునేలా అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు.తిప్పాపూర్ బస్టాండ్ ఆధునీకరణకు రూ.1.60 కోట్లు కేటాయించామని, అక్కడి నుంచి రాజన్న ఆలయానికి భక్తులు నేరుగా చేరుకునేలా కొత్త బ్రిడ్జి నిర్మిస్తున్నామని తెలిపారు. బస్టాండ్‌లో దిగిన ప్రయాణికులు సులభంగా ఆలయానికి చేరుకునేలా ప్రత్యేక మార్గాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.99.40 కోట్లు మంజూరు చేయడంతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధికి ఇప్పటికే సుమారు రూ.150 కోట్లు వెచ్చించగా, తాజా నిధులతో కలిపి మొత్తం రూ.249.40 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

వేములవాడ రాజన్న ఆలయాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా నిర్మిస్తున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణం మరో వందేళ్లు కాదు, వెయ్యేళ్ల పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా స్థపతులు, ఆర్కిటెక్టులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారని చెప్పారు.

భారతదేశంలోని ప్రాచీన దేవాలయాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని అధ్యయనం చేసిన నిపుణుల సూచనల మేరకు వేములవాడ ఆలయ అభివృద్ధి కొనసాగు తోందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ప్రతి నిర్మాణాన్ని ఆగమ శాస్త్రానికి అనుగుణంగా చేపడుతున్నామని తెలిపారు. ఒక నెల ఆలస్యమైనా నాణ్యత విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.ఇటీవల శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ విధుశేఖర భారతి స్వామీ ఆశీస్సులు తీసుకున్నామని, వారి సూచనల మేరకు విమాన గోపురం నిర్మాణం సహా మిగిలిన పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు.

వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో ఆలయ అభివృద్ధికి మరో రూ.99.40 కోట్లు అవసరమని వివరించామని, వెంటనే ప్రభుత్వం జీవో జారీ చేసి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. భూసేకరణకు రూ.6.96 కోట్లు అవసరమవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో ఆ నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఆ మొత్తాన్ని బాధితులకు చెల్లించిన తర్వాతే బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. ప్రస్తుతం బ్రిడ్జికి సంబంధించిన అన్ని ప్రధాన స్లాబ్ పనులు పూర్తయ్యాయని, త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వెల్లడించారు.సోషల్ మీడియాలో రూ.6.96 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని, ఆ మొత్తం పూర్తిగా భూసేకరణ, నష్టపరిహారం కోసమే ఖర్చు చేశామని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం సుమారు రూ.1000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని విప్ తెలిపారు. వేములవాడ పట్టణం, రాజన్న ఆలయాన్ని రెండు కళ్లలా అభివృద్ధి చేస్తూనే పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** భూగర్భ జలాల సంరక్షణకు విస్తృతంగా ఫామ్ పాండ్ లు నిర్మించుకోవాలి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ గ్రామీణ మండలం కౌట్ల (కె) గ్రామంలో పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన లబ్ధిదారు మూడ నాగవ్వ కు చెందిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. లబ్ధిదారురాలు, అధికారులతో కలిసి రిబ్బను కత్తిరించి గృహ ప్రవేశం చేశారు. అనంతరం ఇంటిని మొత్తాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు అందిన డబ్బుల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. హట్ సర్వేను పరిశీలించారు.

అంతకుముందు గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించారు. ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కల్పించిన వసతులను వాకబు చేశారు. విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌళిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ, గ్రామస్తుల వినతి మేరకు కేటాయింపు పూర్తి అవగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అర్హులకు అందిస్తామన్నారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. సొంత స్థలాలు ఉన్న ఇళ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని తెలిపారు.

గ్రామంలో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ ను పరిశీలించారు. రైతులంతా ఫామ్ పాండ్ ల నిర్మాణాలకు ముందుకు రావాలని అన్నారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎంపీడీఓ సుధాకర్, సర్పంచ్ దుమాల రాజు, ఉప సర్పంచ్ రఘు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**లోకేశ్వరం,జూలై 28 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగొచ్చిన పంచగుడి గ్రామ సర్పంచ్ మామడి భాస్కర్ రెడ్డి,ని మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్ పరామర్శించారు. మండలంలోని పంచ గుడి గ్రామంలోని సర్పంచ్ నివాసానికి వెళ్లిన ఆయన,మామిడి భాస్కర్ రెడ్డి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యామ్ సుందర్,సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, నాయకులు ప్రకాష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# బస్టాండ్ పరిధిలో ఆక్రమణల తొలగింపు




**వరంగల్, అక్షిత బ్యూరో:** హనుమకొండ బస్టాండ్ ప్రధాన రహదారిపై వాహనదారులకు, కాలినడకన వెళ్ళే పాదచారులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న షాప్ యజమానులు ఏర్పాటు చేసిన ప్రకటన బోర్డులను స్తంభాలకు వ్రేలాడ తీసిన ఫ్లెక్సీ లను మంగళవారం ట్రాఫిక్ పోలీసు అధికారులు డి,ఆర్,ఎఫ్ సిబ్బందితో సంయుక్తగా కలిసి తొలగించారు.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో సిబ్బంది ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. జూలై 28న హనుమకొండ బస్టాండ్ నుండి మెయిన్ రోడ్డు మార్గంలో ఉన్న శ్రీ బాలాంజనేయస్వామి దేవాలయం వరకు రహదారికి ఇరువైపులా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వ్యాపార ప్రకటనల బోర్డులను, స్తంభాలకు కట్టిన ఫ్లెక్సీలను తొలగించి మార్గాన్ని సుగమం చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే, రహదారులను ఆక్రమించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ప్రకటనల బోర్డులు లేదా షాపుల ముందు వస్తువులు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారులు, స్థానికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఐదో వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన పాపిశెట్టి రామన్న



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఆమనగల్ మున్సిపాలిటీ 5వ వార్డు 190వ బూత్ లో ప్రముఖ సంఘ సేవకులు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న ఆధ్వర్యంలో (బి ఎల్ ఓ) బూత్ లెవల్ ఆఫీసర్ స్వాతి మేడం తో (ఎస్ ఐ ఆర్) సర్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్ జంతుక కిరణ్, చలి చీమల సతీష్, కోరే రవి, వస్పుల శ్రీరామ్, బూత్ లెవల్ ఏజెంట్ అనిల్,ఏకుల కార్తీక్, దార భరత్,గోరటి భరత్, లక్మల్ల శివ,లండం శివ మరియు కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రారంభమైన 'వన మహోత్సవం'

## నగరాన్ని 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పచ్చదనంతో నింపే లక్ష్యంతో చేపట్టిన 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని 53వ డివిజన్ సాయి నగర్‌లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. నగరాన్ని కేవలం "'క్లీన్ సిటీ'గానే కాకుండా క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా" తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నగర మేయర్ తెలిపారు.

వన మహోత్సవం ప్రారంభోత్సవంలో భాగంగా సాయి నగర్‌లో ఒకే రోజు సుమారు 500 మొక్కలను నాటారు. నగరవ్యాప్తంగా ప్రతి ఇంటికి రెండు చొప్పున పూల లేదా పండ్ల మొక్కలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని గృహాలకు 3 లక్షల మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, వివిధ డివిజన్లలో సుమారు లక్ష మొక్కలను నాటే లక్ష్యాన్ని నగరపాలక సంస్థ నిర్దేశించుకుంది.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, భవిష్యత్తులో పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న అనుకూల సమయంలో మొక్కలు నాటితే అవి సులభంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు.నగర ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ, కరీంనగర్‌ను 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ' గా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థకు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంపెల్లి శ్వేత రమన్, వంగల పవన్ కుమార్, కాలనీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,మహిళలు , స్థానికులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఎల్ నినో ప్రభావ నేపథ్యంలో లోటు వర్షపాతం నమోదు అవుతున్నందున రైతులు వారికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు మంగళవారం జిల్లాలోని సిర్పూర్– టి మండల కేంద్రంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వారికి బదులుగా కూరగాయలు, పప్పుధాన్యాల పంటలు సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక చెరువులు, ప్రాజెక్టులలో నీరు రాలేదని, చెరువులు, ప్రాజెక్టుల క్రింద వరిసాగు చేసే రైతులు నష్టాల బారిన పడకూడదని, వరికి బదులుగా ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుధాన్యాల పంటలు సాగు చేసుకోవాలని, అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద కూరగాయలు, పప్పుధాన్యాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పంచాయితీ పాలకవర్గం, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు సహజసిద్ధమైన వాయువుతో పాటు సమతుల్య వాతావరణాన్ని అందించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఎ.డి. మనోహర్, తహసిల్దార్ రహీముద్దీన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోట ప్రసాద్, గ్రామపంచాయతీ సర్పంచ్ ఓడేటి లావణ్య, పంచాయితీ పాలకవర్గం, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.